

జిల్లాలో 30 యాక్ట్ అమలు : నెల్లూరు

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు చేస్తున్నట్లు ఎస్పి జి.కృష్ణకాంత్ పేర్కొన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా సెప్టెంబర్ 30వ తేదీ వరకు 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని తెలిపారు. ప్రజా సంఘాలు, యూనియన్లు,రాజకీయ పార్టీలు, సభలు, సమావేశాలు, ప్రదర్శనలు, ర్యాలీలు, ధర్నాలు నిర్వహించాలంటే ముందస్తుగా పోలీసులు అనుమతి తీసుకోవాలన్నారు. ఎదైనా ప్రాంతంలో శాంతి భద్రతలకు భంగం కలిగే అవకాశం ఉంటే, పోలీస్ అధికారి ఆ సమావేశాన్ని నిషేధించవచ్చునని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘిం చినవారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు.

ఎస్పి కృష్ణకాంత్

బెదిరింపులకు భయపడను..

నా హత్యకు కుట్ర జరుగింది.. - ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నా హత్యకు కుట్ర జరిగినట్లు వీడియో రికార్డులు చెబుతున్నాయని, వాటికి భయపడే ప్రశ్నేలేదని నెల్లూరు రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అన్నారు. శనివారం నియోజకవర్గం నలుమూలల నుంచి పెద్ద ఎత్తున ఆయన అనుచరులు తన కార్యాలయం చేరుకున్నారు. ఆయనకు సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఓ వీడియో చూసి షాక్‌కు గురయ్యానని, హుందా రాజకీయాలకు చిరునామా అయిన నెల్లూరులో రౌడీ షీటర్లు మాట్లాడుకోవడం చూశా ఆశ్చర్యం వేసిందన్నారు. ఈ విషయం ఎస్పికి మూడ్రోజుల క్రితమే తెలిసినా తనకు సమాచారం ఇవ్వలేదన్నారు. నాకు జాగ్రత్త చెప్పలేదన్నారు. రౌడీ షీటర్లు నన్ను చంపేస్తే డబ్బే డబ్బు అన్నారని, ఎవరు వారికి డబ్బు ఇస్తామన్నారు. ఒక పౌరుడిగా నేను అడుగుతున్నా. పోలీసు విచారణలో తేల్చాలని కోరారు. నేను ఎవరిపై ఆరోపణలు చేయలేదని, ఎవరి గురించి మాట్లాడలేదని, గుమ్మడికాయల దొంగ ఎవరు అంటే వైసీపీ, మీడియా చేతులు తడుము కుంటుందన్నారు. తన తమ్ముడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కుట్ర అంటూ వైసీపీ ప్రచారం చేసిందన్నారు. అలాంటి సంప్రదాయం తన కుటుంబంలో లేదని, రాజ్యం కోసం సొంత ఇంట్లో వాళ్లని చంపే రాజకీయం మీ డిఎన్ఎ లో ఉందని జగన్‌ను ఉద్దేశించి అన్నారు. బెదిరింపులకు భయ పడను, విఆర్ కళాశాల నుంచే పోరాటాలు చేశా. విద్యార్థి నేతగా రౌడీలను తరిమిన చరిత్ర తనదని, తన చరిత్ర వైసీపీ నేతలకు బాగానే తెలుసునని, చాలా కాలం వాళ్లతో కలిసి పని చేశా. అన్నారు. 25 ఏళ్లు రాజ్యం మాదే అని జగన్ మాట్లాడుతున్న రోజుల్లోనే జగన్‌ని వదిలి బయటకు వచ్చానని, అప్పుడు నన్ను, నా కుటుంబ సభ్యులని బెదిరించారన్నారు. . ఆ నాడే నేను దేనిని లెక్కచేయలేదన్నారు. బండికి కట్టి తీసుకువెళ్లి లేపేస్తా అని ఒకడు అన్నాడని, . అప్పుడే భయపడలేదన్నారు. తాము తప్పు చేయం, భయపడం. నా కార్యకర్తల కోసం కొండలనైనా, బండలనైనా ఎదుర్కొనే నైజం నాదన్నారు. ఈ విషయాన్ని వైసీపీ గుర్తు పెట్టుకోవాలన్నారు. తనపైన ఎన్ని వీడియోలైనా వైసీపీ సోషల్ మీడియాలో పెట్టుకోండని, . అధికారంలో ఉన్నా, లేకున్నా నేను వారి కుటుంబ సభ్యుడిని అని కార్యకర్తలు, ప్రజలు నన్ను నమ్మారన్నారు. బుడ్డ బెదిరింపులకు నేను కాదు, నా కార్యకర్తలు కాదు కదా.. నా ఆరేళ్ల మనవడు కూడా భయపడడు. భయపడుతూ భయపడుతూ బతికే అలవాటు మాకు లేదన్నారు. ఊపిరి ఉన్నంత వరకు నేను ప్రజాజీవితంలో ఉంటా. రూరల్ అభివృద్ధికి కట్టుబడి ఉంటా. మూడో సారి ఎమ్మెల్యే అయి 14 నెలలు అయిందన్నారు. ఏ ఒక్క వైసీపీ కార్యకర్తనైనా నేను ఇబ్బంది పెట్టానా. అన్నారు. నా అభిమానులు ఎవరు ఎలాంటి భయాందోళనకు గురికావద్దని, వైసీపీ హయాంలోనే నాకు ఇద్దరు గన్ మెన్ లని తొలగించారని, అప్పుడే మిగిలిన ఇద్దరి గన్ మెన్లను కూడా వెనక్కి పంపించా అన్నారు.

మీడియాతో మాట్లాడుతున్న ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

6న ప్రత్యేక 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'

ప్రజాశక్తి-నెల్లూరు :జిల్లాలో గిరిజనుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల జిల్లాలో పర్యటించిన మహిళా,శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి గుమ్మడి సంధ్యారాణి సూచనల మేరకు గిరిజనుల కోసం ప్రత్యేకంగా డివిజన్ స్థాయిలో పి జి ఆర్ ఎస్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. వచ్చేనెల 6న కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయం, నెల్లూరు, కావలి, ఆత్మకూరు ఆర్డీవో కార్యాలయాల్లో గిరిజనుల సమస్యలను స్వీకరించి పరిష్కరించేలా అధికారులను ఆదేశించినట్లు ఆయన తెలిపారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు తెరవండి ..

రైతులతో కలిసి ఆందోళన చేస్తాం -మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి

రైతులు పండించిన పంట మరో పది రోజుల్లో చేతికొస్తుందని, ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడానికి సిద్ధంగా లేదని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. శనివారం ఆపార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. కూటమి సర్కార్ ఏర్పడినప్పటి నుంచి సిఎం చంద్రబాబు వ్యవసాయాన్ని పూర్తిగా గాలికొదిలేశారని, రైతు సమస్యలను పట్టించుకునే నాధుడే లేకుండా పోయారని మండిపడ్డారు. రాష్ట్రంలో కనీసం రైతులకు సరిపడినంత యూరియాను కూడా అందించలేని అసమర్ధ పాలనను చంద్రబాబు కొనసాగిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిత్యం విజనరీని అని చాటుకునేందుకు ప్రచార ఆర్భాటాల్లో మునిగిపోయే సిఎం చంద్రబాబుకు రైతుల కష్టాలు కనిపించడం లేదని ధ్వజమెత్తారు. ఇక వ్యవసాయశాఖ మంత్రి తీరు చూస్తే, అధికారులను అడ్డం పెట్టుకుని కమీషన్లు దండుకునే పనిలో తీరికలేకుండా ఉన్నారని దుయ్యబట్టారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో వ్యవసా యరంగం పరిస్థితి దారుణంగా తయారైందని, . ఒకవైపు పంటలకు యూరియా దొరక్క అవస్థలు, మరోవైపు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేని దుస్థితి. ఈ దుర్భర పరిస్థితుల మధ్య గత్యంతరం లేని స్థితిలో రైతులు వ్యవసాయం చేస్తున్నారన్నారు. ఇదంతా చూస్తుంటే రాష్ట్రంలో ప్రభుత్వం అనేది ఉందా అనే అనుమానం కలుగుతోందన్నారు. నెల్లూరులో పంట కోతకొచ్చినా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయమని ప్రభుత్వం ఇంతవరకు అధికారులకు చెప్పలేదని పుట్టి రూ . 19,770 లకు అమ్మాల్సిన ధాన్యం పుట్టిని దళారులు రూ.15 వేలకే కొనుగోలు చేస్తూ రైతులను దోచుకుంటున్నారు. కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి వైసిపి గురించి అవాకులు చవాకులు పేలుతున్నారని, ఆయను హత్య చేయాల్సిన అవసరం తమకు లేదన్నారు. రౌడీ షీటర్లు అంతా శ్రీధర్‌రెడ్డి మనుషులేన్నారు. ఆ దిశగా విచారణ చేయాలని, ఆయనపై హత్యకు కుట్ర చేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

మీడియాతో మాట్లాడుతున్న మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

సబ్ కలెక్టర్‌ను కలిసిన ఎంఎల్ఎలు

ప్రజాశక్తి-కందుకూరు :

కందుకూర్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో శనివారం సాయంత్రం ఇంటూరి నాగేశ్వరరావు, ఉదయగిరి ఎంఎల్ఎ కాకర్ల సురేష్ సబ్ కలెక్టర్ దామెర హిమ వంశీని మర్యాదపూర్వకంగా కలిశారు కందుకూరు నియోజకవర్గంలోని పలు సమస్యలపై ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సబ్ కలెక్టర్‌తో చర్చించారు.వంశీ ఇటీవల కందుకూరు సబ్ కలెక్టర్‌గా ఉద్యోగ బాధ్యతలు తీసుకున్న విషయం తెలిసిందే.

సబ్ కలెక్టర్ హిమవంశీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎంఎల్ఎలు

పారిశుధ్య పనుల పర్యవేక్షణ

ప్రజాశక్తి -నెల్లూరు కార్పొరేషన్ : నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక ట్రంకు రోడ్డు ఎంజిబి మాల్ ప్రాంతం నుంచి కెవిఆర్ పెట్రోల్ స్టేషన్ కూడలి వరకు జరుగుతున్న డ్రెన్ కాలువల పూడికతీత, సిల్ట్ ఎత్తివేత పనులను పర్యవేక్షించారు.డ్రెయిన్ కాలువల లో ప్లాస్టిక్ వ్యర్థాలు వేయకుండా ప్రజలందరికీ అవగాహన కల్పించాలని సూచించారు.నగరపాలక సంస్థ శానిటేషన్ విభాగం అధికారులు, ఇన్స్పెక్టర్లు, వార్డు సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు. స్థానిక 34 డివిజన్ జె.వి.ఆర్ కాలనీ ప్రాంతంలో కమిషనర్ పర్యటించారు. డివిజన్ పరిధిలో తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయాలు లేకుండా పర్యవేక్షించాలని ఆదేశించారు.

భవన నిర్మాణాలకు అనుమతులు

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్ : ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను ప్రణాళికాబద్ధంగా అమలు చేస్తూ నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో నూతన భవన నిర్మాణాల అనుమతుల మంజూరు ప్రక్రియను సులభతరం చేయాలని వార్డ్ సచివాలయ ప్లానింగ్ అండ్ రెగ్యులేషన్ కార్యదర్శులకు డైరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ విద్యుల్లత సూచించారు. నెల్లూరు నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ విభాగం, నుడా సంస్థలతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు అనంతరం కమిషనర్ వై.ఓ నందన్ మాట్లాడుతూ ప్రతిరోజు క్రమం తప్పకుండా సచివాలయ పరిధిలో పర్యటించి నూతన నిర్మాణాలను గుర్తించాలన్నారు.

ఎంఎల్ఎ 'ఇంటూరి'కి సన్మానం

ప్రజాశక్తి - లింగసముద్రం :మండలంలోని పెద్దపవని గ్రామంలో వినాయక చవితి నవరాత్రులు భాగంగా ఏర్పాటు చేసిన వినాయక మండపంలో కమిటీ ఆహ్వానం మేరకు శనివారం ఉదయం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గారు ప్రత్యేక పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.అనంతరం మండపం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఆయన స్వయంగా భక్తులకు భోజనం వడ్డించారు. గ్రామ పార్టీ అధ్యక్షుడు గొర్రెపాటి సాంబయ్య,కేపీ.నరసింహారావు, నాగేశ్వరరావు,ఎస్.కె నాయబ్ రసూల్,ఎస్కే రఫీ ఎస్కే కరిముల్లా, విగ్రహ కమిటీ నేతలు పాల్గొన్నారు..

వైసిపి ఐటి విభాగం జనరల్ సెక్రటరీగా బ్రహ్మారెడ్డి

ప్రజాశక్తి - లింగసముద్రం :నెల్లూరు జిల్లా వైసిపి ఐటీ విభాగం జనరల్ సెక్రటరీ గా మండలంలోని తిమ్మారెడ్డిపాలెం పంచాయతీ వైసిపి నాయకులు కేశంరెడ్డి బ్రహ్మారెడ్డిని నియమితులయ్యారు. వైసిపి అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు శ్రీ నెల్లూరు జిల్లా ఐటీ విభాగ కమిటీ జనరల్ సెక్రటరీ గా నియమించినందుకు నియోజకవర్గం ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ కి కతజ్ఞతలు తెలియజేశారు. మండలం తరుపున జిల్లా కమిటిలో స్థానం కల్పించేందుకు సంహరించిన వైసిపి మండల కన్వీనర్ నోటి వెంకటేశ్వరరెడ్డి, ఎంపిపి పెన్నా కష్ణయ్య, నియోజకవర్గం వైస్సార్సీపీటియూసి అధ్యక్షులు మట్టే వేణుగోపాల్, పార్టీ సీనియర్ నాయకులు పిచ్చపాటి తిరుపతిరెడ్డి కి, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ షఫీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

కె. బ్రహ్మారెడ్డి

2న వైఎస్ఆర్ వర్థంతి కార్యక్రమాలు : బుర్రా

ప్రజాశక్తి-కందుకూరు : స్వర్గీయ మాజీ సిఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి 16 వ వర్ధంతికార్యక్రమాలను సెప్టెంబర్ 2న కందుకూరు నియోజకవర్గంలో వాడవాడలా ఘనంగా నిర్వహించి ఆ మహానేతకు ఘన నివాళి అర్పించాలని వైసిపి శ్రేణులకు ఆ పార్టీ కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బుర్రా మధుసూదన్ యాదవ్ పిలుపు నిచ్చారు. రాజశేఖర్‌రెడ్డి పాలన కాలం ఓ స్వర్ణయుగం అని ఆయన పేర్కొన్నారు.

ఘనంగా క్రీడా దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు భాష దినోత్సవం, క్రీడా దినోత్సవం వేడుకలు శనివారం నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఎం రవి కుమార్ మాట్లాడుతూ తెలుగు భాష అభివద్ధికి గిడుగు వారు చేసిన కషి మరువలేనిదని చెప్పారు. వ్యవహారిక భాషా ఉద్యమంలో భాగంగా గిడుగు రామమూర్తి చేసిన కృషికి ఫలితంగా తెలుగు భాషకు జరిగిన మేలు మాటల్లో చెప్పలేనిదని తెలుగు భాషా అధ్యాపకులు డా .కె .సుజాత తెలిపారు వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నరేంద్ర ఏడుకొండలు, ఐక్యుఏసి కో- ఆర్డినేటర్ డాక్టర్ పి. రాజగోపాలబాబు, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్వి శ్రీహరి ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ కే నరేష్ రాజా, పలువురు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా కళాశాల ఫిజికల్ డైరెక్టర్ కె ఆర్ కరుణ కుమార్ గత రెండు రోజులుగా వాలీబాల్ ,అథ్లెటిక్స్ క్రీడలు విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించారు కళాశాల విద్యార్థులతో క్రీడా అవగాహన ర్యాలీని నిర్వహించారు వాలీబాల్ అథ్లెటిక్స్ లో విజేతలైన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఇదే స్పూర్తితో ఈ సంవత్సరం ఆంధ్రకేసరి యూనివర్సిటీ పరిధిలో జరుగు క్రీడల్లో విద్యార్థులు పాల్గొని సత్తాచాటాలని ఆకాంక్షించారు.

ఆదర్శప్రాయులు విఆర్ఓ తిరుపాలు

ప్రజాశక్తి -గుడ్లూరు

గుడ్లూరు సచివాలయంలో విఆర్ఓగా పనిచేస్తున్న కటకం తీరుపాలు ఆదర్శప్రాయుడుని తహసిల్దార్ విజయ్ భాస్కర్ అన్నారు. విఆర్ఓ తిరుపాలు రిటైర్మెంట్ సందర్భంగా రెవెన్యూ కార్యాలయంలో విఆర్ఓ చలమారెడ్డి అధ్యక్షతన సభ శనివారం జరిగింది. తిరుపాలు విఆర్ఎలకు ప్రమోషన్లు కల్పించాలని రాష్ట్రవ్యాప్తంగా జరిగిన పోరాటాలలో ప్రధాన పాత్ర వహించి విఆర్ఏలుకి ప్రమోషన్ కల్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి విజయం సాధించారన్నారు. రైతుల భూ సమస్యపై నిస్వార్ధంగా పనిచేశారని తహశీల్దార్ కొనియాడారు.విధి నిర్వహణలో ఎటువంటి విమర్శలు, ఆరోపణలు రాకుండా విధులు నిర్వర్తించారన్నారు. డిటి మల్లికార్జున సీనియర్ అసిస్టెంట్ అంజలి వీఆర్వో వేణుగోపాల్ వీఆర్వో చలమారెడ్డి గ్రామ పెద్దలు మేకపోతులు రాఘవయ్య ఉన్నం వెంకటేశ్వర్లు టీ వరదయ్య సహకార సొసైటీ బ్యాంక్ అధ్యక్షులు దామా వెంకటేశ్వర్లు మోచర్ల విఆర్ఓ పద్మజ బాలాజీ వీఆర్వోల సంఘం మండల అధ్యక్షులు నరసింహం రామయ్య ఉన్నారు.



విఆర్ఓ తిరుపాలు దంపతులను సన్మానిస్తున్న ఉద్యోగులు

'మాలకొండ'లో ఎంఎల్ఎలు ఇంటూరి, కాకర్ల

ప్రజాశక్తి -వలేటివారిపాలెం: మండలంలో మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని శనివారం ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు , ఉదయగిరి ఎంఎల్ఎ కాకర్ల సురేష్ దర్శించుకున్నారు ఆలయ అధికారులు స్వామివారి ప్రసాదాలను ఎంఎల్ఎకు అందజేశారు. పట్టణానికి చెందిన యాక్సిస్ బ్యాంక్ వారు నూతన కంప్యూటర్‌ను ఎమ్మెల్యేలు ఇంటూరి నాగేశ్వరరావు కాకర్ల సురేష్ చేతుల మీదగా ఆలయ అధికారులకు అందజేశారు. ముందుగా ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే లు ఇంటూరి నాగేశ్వరరావు, కాకర్ల సురేష్ లకు ఆలయ పండితులు, అధికారులు స్వాగతం పలికారు.ఆలయ ఇఒ చంద్రశేఖర్, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, కాకుమాని హర్ష ఉన్నారు.

2026లో డ్రెయిన్ పనులు పూర్తి

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్

2026 నాటికీ డ్రెయినేజీ పనులు పూర్తి చేస్తామని రాష్ట్ర పురపాలక పట్టణాభివద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ అన్నారు. నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలోని 15వ డివిజన్లో రౌండ్ తూము వద్ద రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమంలో నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డితో కలిసి మంత్రి నారాయణ పాల్గొన్నారు. 45వ డివిజన్ నుంచి 15, 16 డివిజన్లకు రాకపోకలు సాగించేందుకు అనువుగా రౌండ్ తూము వద్ద రోడ్డును ప్రారంభించామని తెలియజేశారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం హయాంలో నగరంలో సుపరిపాలన కొనసాగుతుందన్నారు. పలు ప్రాంతాల్లో రైల్వే ట్రాక్ ల వద్ద కూడా అండర్ పాస్ బ్రిడ్జిల ఏర్పాటుకు ప్రతిపాదనలు చేస్తున్నామన్నారు. కమిషనర్ నందన్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి నారాయణ

సబ్‌స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-నెల్లూరు :నగర నడిబొడ్డున, గాంధీ బొమ్మ, పొగతోట, ట్రంకు రోడ్డు, తదితర ప్రాంతాలలో విద్యుత్ హెచ్చుతగ్గులు నిరోధించడానికి కంటైనర్ సబ్ స్టేషన్ కు శంకుస్థాపన చేస్తున్నట్లు రాష్ట్ర పురపాలక శాఖ మాత్యులు డాక్టర్. పొంగూరు నారాయణ తెలిపారు. శనివారం గాంధీ బొమ్మ 46 వ డివిజన్ వద్ద ఉన్న స్వతంత్ర పార్కులో నాలుగు కోట్ల 20 లక్షల రూపాయల వ్యయంతో ఎపి ఎస్పీడీసీఎల్ సౌజన్యంతో నిర్మించనున్న కంటైనర్ సబ్‌స్టేషన్ ఏర్పాటుకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ నగరంలో తొలిసారిగా కంటైనర్ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేస్తున్నామని, ఈ సబ్ స్టేషన్ పూర్తిగా రిమోట్ ఆధారిత సబ్ స్టేషన్ అని తెలిపారు. నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, ఏపీ ఎస్పీడీసీఎల్ సూపరిండెంట్ ఇంజనీర్ విజయం వివిధ శాఖల అధికారులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బ్యాడ్మింటన్ పోటీలను ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు

బాల్ బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి గుడ్లూరు రూరల్

గుడ్లూరు మండలం, చేవూరు గ్రామంలోని రామదూత స్వామి వారి ఆశ్రమ ప్రాంగణంలో ఆంధ్రప్రదేశ్ 10వ సబ్ జూనియర్ బాల, బాలికల, 11వ సీనియర్ స్త్రీ, పురుషుల అంతర్ జిల్లాల బాల్ బ్యాడ్మింటన్ పోటీలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను శుక్రవారం ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా ఉదయగిరి ఎంఎల్ఎ కాకర్ల సురేష్, కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కష్ణారెడ్డి పాల్గొన్నారు. క్రీడాకారులు, నిర్వాహకులు వారికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ ఇంటూరి మాట్లాడుతూ క్రీడల పట్ల కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో నిబద్ధత పనిచేస్తుందని తెలిపారు. ప్రకాశం జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ సురేష్ , హనుమంతరావు చౌదరి, గుడ్లూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, పొట్టేళ్ల మురళి ఉన్నారు.

అభివృద్ధి పనులపై సమీక్ష

నెల్లూరు కార్పొరేషన్ : మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్మెంట్ విభాగం ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్ కుమార్, కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ సంపత్‌లు వివిధ అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ కాన్ఫరెన్స్ విభాగం నుంచి నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్, అన్ని విభాగాల అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. వర్షాకాలం నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, కాలువ పూడికతీత పనులు, డ్రెయిన్ కాలువలపై అక్రమ నిర్మాణాల తొలగింపు, ఇతర అభివృద్ధి పనులపై సమీక్షిం చారు. ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ రామ్ మోహన్ రావు, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, టిపిఆర్ఓ వాసు బాబు, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కనకాద్రి, మేనేజర్ రాజేశ్వరి పాల్గొన్నారు.

గుడ్లూరులో తాగునీటి ఇక్కట్లు..

అవస్థల్లో ప్రజలు..పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి-గుడ్లూరు

మండల కేంద్రమైన గుడ్లూరుకు తాగునీరు సరఫరా చేస్తున్న ప్రధాన పైపులైను పగిలిపోయింది. దీంతో గత నాలుగు రోజులుగా తాగునీటి సరఫరా నిలిచిపోయింది. గుడ్లూరు రాళ్లపాడు భారీ మంచినీటి పథకానికి నిర్మించిన ప్రధాన పైపులైను లో గుడ్లూరు మండలం దారకారిపాడు దగ్గర పైపు పగిలి తాగునీరు వృథాగా నేలపాలు అవుతూ ఉంది. అనేకసార్లు ఈ ప్రాంతంలోని పైపు పగిలిపోవడం వలన తరచుగా గుడ్లూరుకి తాగునీరు సరఫరా నిలిచిపోతుంది. తాత్కాలిక మరమ్మతులు చేస్తున్నారు. అయినా అనేకసార్లు పైపు మరమ్మతులు చేసిన దగ్గరే పగిలిపోవడం పరిపాటిగా మారింది. ప్రధాన పైపు లైను ద్వారా మండలంలో దాదాపు 24 గ్రామాలకు తాగునీరు సరఫరా అవుతూ ఉంది. పైపు పగిలి నీరు వృథాగా పోతున్న ప్రాంతంలో సమీప పంట పొలాలన్నీ మునిగిపోతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. మరోవైపు తాగునీరు సరఫరా నిలిచిపోవడంతో గుడ్లూరు గ్రామస్తులు నీటి కోసం అవస్థలు పడుతున్నారు. బోరు బావులు కూడా పనిచేయకపోవడంతో రక్షిత నీటి కోసం ఎదురుచూపులు చూస్తున్నారు. రెండు రోజుల క్రితం దాకా కనపడు దగ్గర పగిలిపోయిన పైపు స్థానంలో మరమ్మతులు చేశారు. అయితే రిపేరు చేసిన కొద్దిసేపటికి మళ్లీ అక్కడే పగిలిపోవడంతో తాగునీరు సరఫరా నిలిచిపోయింది. శాశ్వత మరమ్మతులు చేసి సజావుగా తాగునీరు సరఫరా చేయాలని గుడ్లూరు గ్రామస్తులు కోరుతున్నారు.

ముగిసిన అరుణ విచారణ

ప్రజాశక్తి-కోవూరు : జిల్లా కోవూరు పోలీస్ స్టేషన్‌లో నిడిగుంట అరుణ మూడు రోజుల కస్టడీ ముగిసింది. అడిషనల్ ఎస్‌పి సౌజన్య ఆధ్వర్యంలో జరిగిన ఈ విచారణలో ఎస్‌పి కృష్ణకాంత్, రూరల్ డిఎస్‌పి ఘట్టమనేని శ్రీనివాసరావు స్వయంగా పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. లాయర్ మురళి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కొనసాగిన ఈ విచారణలో పోలీసులు అరుణకు దాదాపు 90 ప్రశ్నలు సంధించారు. అనంతరం డిఎస్‌పి మాట్లాడుతూ ఆమె గతం, ప్రస్తుతం, ఆర్థిక లావాదేవీలు, గతం ప్రస్తుతం కుటుంబ నేపథ్యం, వివిధ రంగాల వ్యక్తులతో ఉన్న పరిచయాలపై ప్రశ్నల జడివాన కురిపించారు. ముఖ్యంగా రౌడీషీటర్ శ్రీకాంత్‌తో ఉన్న అనుబంధం, అతని గ్యాంగ్‌తో కలిసి నడిపిన దందాలు, అప్పటికే, భూమి లావాదేవీలపై ప్రశ్నలు విసిరారు. కొన్ని ప్రశ్నలకు అరుణ సమాధానం చెప్పగా, అనేక ప్రశ్నలకు మాత్రం జవాబు ఇవ్వకుండా దాటవేసింది. ముఖ్యంగా శ్రీకాంత్ పేరోల్ వ్యవహారంలో అరుణ చూపిన ఆసక్తి, పోలీస్ శాఖలో ఉన్నతాధికారులతో ఆమెకు ఉన్న సంబంధాలపై విచారణ అధికారులు పలు ప్రశ్నలు అడిగినప్పటికీ అరుణ నిశ్శబ్దం వహించినట్లు సమాచారం.

మేజిస్ట్రేట్ ఎదుట అరుణ

కస్టడీ గడువు ముగియడంతో అరుణను పోలీసులు మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచారు. ఇక్కడ కోర్టు ఆదేశాల మేరకు చర్యలు కొనసాగుతాయని అధికారులు స్పష్టం చేశారు. రౌడీ షీటర్ శ్రీకాంత్ లింకులతోనే షీటర్ శ్రీకాంత్ ప్రియురాలిగా పేరుగాంచిన అరుణ గత కొంతకాలంగా అనేక క్రిమినల్ కేసుల్లో పోలీసుల రికార్డుల్లోకి వచ్చిన విషయం తెలిసిందే. శ్రీకాంత్ గ్యాంగ్ కార్యకలాపాల్లో అరుణ ప్రమేయం, ఆర్థిక లావాదేవీల్లో భాగస్వామ్యం ఉందన్న అనుమానాలపై పోలీసులు సవివరంగా విచారణ జరిపారు. విచారణలో ఏం బయటపెట్టింది... ఏ ప్రశ్నలకు జవాబు చెప్పింది... ఏ విషయాలను మౌనం వహించిందని అన్నది పూర్తిగా గోప్యంగానే ఉంచినట్లు సమాచారం. అంతేకాకుండా విచారణలో కొన్ని షాకింగ్ విషయాలు బయటపడ్డాయన్న ప్రచారం నెల్లూరు జిల్లాలో రచ్చగా మారింది.

వ్యక్తిగత విమర్శలు సరికావు..

ప్రజాశక్తి - ఉదయగిరి : జిల్లా వైసిపి నాయకుల ప్రోద్బలంతో కొందరు అనుచరులు కావలి ఎంఎల్‌ఏ దగ్గుబాటి వెంకట కృష్ణారెడ్డిపై చేసిన అనుచిత వ్యాఖ్యలు, వ్యక్తిగత విమర్శలు సరి కాదని కావ్య కృష్ణారెడ్డి ట్రస్ట్ సభ్యులు నాయకులు షేక్ సికిందర్ విమర్శించారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ స్థానిక సిపి వెంకట్రావును కలిసి కావలి ఎంఎల్‌ఏ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని వెంటనే పట్టుకోవాలని శిక్షించాలని ఫిర్యాదు అందజేశామన్నారు. ఎదుటివారిని విమర్శించే ముందు తమస్థాయి తెలుసుకోవడం మంచిదని లేకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని అందుకు తగ్గట్టుగా ప్రతిఫలం అనుభవించాల్సి ఉంటుందని హెచ్చరించారు. కార్యక్రమంలో సందాని, రియాజ్, షరీఫ్, సుభాని, అఫ్రోజ్, అక్బర్ అలీ, గని పాల్గొన్నారు.

నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి-అనంతసాగరం : ఆగ్నెస్ మల్టీ పర్పస్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఫ్రెండ్స్ ఆఫ్ ఆగ్నెస్ చారిటబుల్ ఫౌండేషన్ సహకారంతో మండల పరిధిలోని గ్రామాలలో పి4 ప్రక్రియలో భాగంగా నిరుపేద కుటుంబాలను ఎన్నుకొని వారికి నిత్యావసర సరుకులు పంపిణీ చేశామని సంస్థ అధ్యక్షులు డాక్టర్ కానగల వెంకటరమణయ్య తెలిపారు. శనివారం పాతాళపల్లి ఎస్టీ కాలనీలో 45మంది కుటుంబ సభ్యులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల ఎంపిడిఒ బజాక్ ప్రవీణ్ సూచనల ప్రకారం గ్రామాలలో నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో పాతాళపల్లి గ్రామ సచివాలయం సిబ్బంది, డిజిటల్ అసిస్టెంట్ కనుపూరు సతీష్ కుమార్, ఎస్టీ కాలనీ వాసులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలు పరిశీలన

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని పడమటి కంభంపాడు గ్రామసచివాలయాన్ని ఎంపిడిఒ బజాక్‌ప్రవీణ్ సందర్శించారు. సిబ్బంది బయోమెట్రిక్ హాజరు పరిశీలించారు. ప్రతిఒక్కరు కార్యాలయాల వేళలు పాటించాలన్నారు. సెప్టెంబర్ 1వ తేదీన జరగనున్న ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ పంపిణీలను అందరూ సచివాలయ సిబ్బంది ఉదయం 7గంటలకు ప్రారంభించి పూర్తి చేయాలని సూచించారు. ఎంపిడిఒవెంట హౌసింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ రాజయ్య, పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేత

ప్రజాశక్తి-జలదంకి : వినాయక చవితి సందర్భంలో భాగంగా మండలంలోని అన్నవరంలో శనివారం జరిగిన ముగ్గుల పోటీల విజేతలకు ఎస్ఐ లతీఫున్నీసా బహుమతులను అందజేశారు. స్థానిక ప్రముఖులైన స్వామి ఆలయం ముందు బజార్లో గ్రామానికి చెందిన వల్లెపు వెంకటేశ్వర్లు ఈ పోటీలు నిర్వహించారు. ఎస్ఐకు ముగ్గుల పోటీల నిర్వాహకుడు వెంకటేశ్వర్లు పుష్పగుచ్ఛాన్ని అందజేసి శాలువాతో సన్మానించారు. మహిళలు ఆనందోత్సాహాల మధ్య కోలాహలంగా జరిగిన ఈ పోటీల్లో 78 మంది మహిళలు పాల్గొన్నారు. స్థానిక నాయకులు పునూరు భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐ విజేతలను ఎంపిక చేశారు. విజేతలైన మన్నేపల్లి సుకన్యకు మొదటి బహుమతిగా స్టీల్ గంగాళం, రెండవ బహుమతి వీరాబోల సుబ్బమ్మకు పుల్లు స్టీల్ డబ్బా పెద్దది, మూడో బహుమతి చక్రాల ప్రజావతికి స్టీల్ డిసులను ఎస్ఐ అందజేశారు. అనంతరం నాలుగో బహుమతిగా ఎస్ఐ తన స్వీయనిధులతో బంధుర్తులు పద్మ అనే వ్యక్తికి రూ.500 నగదును అందజేసి చిన్నారిని అభినందించారు. ఈ ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలందరికీ టిఫిన్ బాక్సులను అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రేవతి, మహిళా పోలీస్ విజయలక్ష్మితోపాటు, స్థానిక ప్రముఖులు నాయకులు వేమిరెడ్డి మాలకొండ రెడ్డి, వింత ప్రవీణ్ కుమార్ రెడ్డి, ముచ్చు మధుసూదన రెడ్డి, మనోహర్, వల్లెపు శ్రీనాథ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ముగిసిన సాఫ్ట్‌స్కిల్ శిక్షణ

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం కడనూతల గ్రామంలోని రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఇన్ఫోసిస్ ఫౌండేషన్, ఐసిటి అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించబడిన 20 గంటల సాఫ్ట్ స్కిల్స్ శిక్షణ కార్యక్రమం శనివారం ముగిసింది. ఈ శిక్షణను ప్రసిద్ధ ట్రైనర్ చంద్రవదన నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.వి.ఎస్. రెడ్డి మాట్లాడుతూ ఫినిషింగ్ స్కూల్ ఆఫ్ ఎంప్లాయబిలిటీ కార్యక్రమం కింద ఇన్ఫోసిస్ ఫౌండేషన్, ఐసిటి అకాడమీ సహకారంతో నిర్వహించిన ఈ శిక్షణ విద్యార్థుల కమ్యూనికేషన్ నైపుణ్యాలు, టీమ్ వర్క్, లీడర్‌షిప్, టైమ్ మేనేజ్‌మెంట్, సమస్య పరిష్కార నైపుణ్యాలు వంటి కీలక అంశాలను మెరుగుపరిచిందన్నారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ కె.రాజారెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఆర్.వి. రమణ రెడ్డి విద్యార్థుల భవిష్యత్ కెరీర్‌లో సాఫ్ట్ స్కిల్స్ ప్రాధాన్యతను గుర్తు చేశారు. ఇన్ఫోసిస్ ఫౌండేషన్, ఐసిటి అకాడమీ, ట్రైనర్ చంద్రవదనకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేసిన ఎసిపిఒ డాక్టర్ బి.సత్యనారాయణ రెడ్డి, మహిళా మెంటార్ డాక్టర్ పి.ఖుంచానివ్, కె.లిఖిత్ గేట్ మీరే పాల్గొన్నారు.

1న మరో ఆధార్ కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని ఎంపిడిఒ ఆఫీసు వద్ద ఉన్న సచివాలయం ప్రాంగణంలో మరో ఆధార్ కేంద్రం సోమవారం నుండి ప్రారంభం అవుతుందని కమిషనర్ గంగా ప్రసాద్ తెలిపారు. కావున పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఇప్పటికే మున్సిపల్ ఆఫీస్‌లో ఉన్న ఆధార్ కేంద్రం ప్రజలు తాకిడి ఎక్కువగా ఉన్నందున ప్రజల సౌకర్యార్థం కోసం మరో ఆధార్ కేంద్రం నిర్వహించడం జరుగుతున్నది. ఆధార్ కేంద్రంలో తప్పులు సవరణలు, నమోదు, మొబైల్ లింక్ తదితర ఆధార్‌కు సంబంధించిన అన్ని రకాల సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. పుర ప్రజలు ఈ ఆధార్ నమోదు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

సివిల్ రైట్స్ డే

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండలంలోని గుడిపాడు పంచాయతీలోని ఎస్‌సి కాలనీలో సివిల్ రైట్స్ డే కార్యక్రమం స్థానిక తహశీల్దార్ కె.అనిల్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో తహశీల్దార్ మాట్లాడుతూ ఎస్‌సి కాలనీలోని వారిని ఎస్‌టిలను ఎస్‌సిలకు వారిహక్కుల గురించి వివరించారు. ఎస్‌సి కాలనీ వారి సమస్యల గురించి అర్జీలు సేకరించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ పి.ప్రసన్నకుమారి, ఎస్ఐ ఎ.సైదులు, హౌసింగ్ ఎఇ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

పలు తహశీల్దారు కార్యాలయాల్లో ఆవాజ్ ఆధ్వర్యంలో వినతిపత్రాలు అందజేత

నెల్లూరు ఆర్‌డిఒ కార్యాలయంలో..

ప్రజాశక్తి-నెల్లూరు : గడిచిన 9 నెలలుగా ప్రభుత్వం ఇమామ్, మౌజన్ లకు అందజేయాల్సిన గౌరవ వేతనాలు తక్షణమే అందజేయాలని, అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆవాజ్ కమిటీ జిల్లా అధికారులకు వినతిపత్రం అందజేసింది. శనివారం ఆవాజ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా రెవెన్యూ అధికారిని కలిసిన ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్, జిల్లా కమిటీ సభ్యులు షేక్ రియాజ్, షేక్ చాన్ బాషా, నగర కమిటీ సభ్యులు షేక్ సమీవుల్లా సమస్యను వివరించి పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. అదే విధంగా ఆవాజ్ నగర కమిటీ ఆధ్వర్యంలో ఎంఆర్‌ఓను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి షేక్ రియాజ్, అధ్యక్షులు షేక్ ఫయాజ్, నగర కమిటీ సభ్యులు రియాజ్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

అనంతసాగరంలో..

ప్రజాశక్తి-అనంతసాగరం : మసీదులో నమాజ్ చదివించే మౌజన్‌లకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే గౌరవవేతనం విడుదల చేయాలని కోరుతూ ఆవాజ్ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆవాజ్ మండల కార్యదర్శి ఎస్‌డి ఇష్తిఖర్ అహ్మద్ మాట్లాడుతూ మజీద్‌లలో పని చేసే మౌజన్, ఇమాంలకు ప్రతి నెల వేతనం ఇస్తామని ఎన్నికలలో హామీ ఇచ్చిన కూటమి నాయకులు దానిని అమలు చేయడం లేదన్నారు. కార్యక్రమంలో అన్వర్ బాషా, మసీదుల మౌజన్‌లు, ఇమాంలు సాబీర్ హుసేనీ, సిబ్లీ నోమాని, ఆలంగీర్, రజా, నన్నేసా, తదితరులు పాల్గొన్నారు.

ముత్తుకూరులో..

ప్రజాశక్తి-ముత్తుకూరు : ఆదాయం తక్కువ ఉన్న మసీదుల్లో పనిచేస్తున్న ఇమామ్ మౌజన్‌లకు ఇవ్వాల్సిన 9నెలల పెండింగ్ గౌరవ వేతనాలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఆవాజ్ మండల కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. శనివారం రెవెన్యూ శాఖ డిప్యూటీ తహశీల్దారు రాజేష్ బాబుకు ఈ కమిటీ వినతిపత్రం అందజేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 15 నెలల కాలంలో కేవలం ఆరు నెలలకు మాత్రమే గౌరవ వేతనాలు చెల్లించిందని మిగిలిన ఆరు నెలలకు చెల్లించకుండా ఆలస్యం చేస్తుందని మండల కమిటీ ఆరోపించింది. ఎటువంటి పనులు లేకుండా మసీదుల్లో నమాజ్ చదివించుకుంటూ బతుకు జీవనం సాగిస్తున్న వారందరూ పెండింగ్ వేతనాల కోసం ఎదురుచూస్తున్నారని అవాజ్ మండల కమిటీ వినతిపత్రంలో పేర్కొంది. సమస్యను ప్రభుత్వం దృష్టికి వెళ్తామని డిప్యూటీ తహశీల్దారు కమిటీకి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎస్ కె రహీం, రిజ్వాన్, జహీర్, అక్బర్, కరీమ్, సలాం సాహెబ్, అన్సారీ, షఫీ, రంతుల్లా, అల్లాభక్షు, తదితరులు పాల్గొన్నారు.

బుచ్చిలో..

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : ఇమామ్, మౌజర్లకు ఇస్తున్న గౌరవ వేతనాలను చెల్లించాలంటూ అవాజ్ కమిటీ సభ్యులు తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. బుచ్చిరెడ్డిపాళ్లెం పట్టణం సిపిఎం కార్యాలయం నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు శనివారం మండల ఆవాజ్ కమిటీ సభ్యులు నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహశీల్దార్ అంబటి వెంకటేశ్వర్లకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆవాజ్ మండల కార్యదర్శి ఎస్ కె మునీర్ అహమద్ మాట్లాడుతూ 9 నెలల నుంచి వారికి ఇచ్చే గౌరవ వేతనాన్ని నిలిపివేయడం బాధాకరమన్నారు. కార్యక్రమంలో ఆవాజ్ బుచ్చి మండల అధ్యక్షులు ఎస్ కే జక్రియ, ఎస్ కే జానీ భాష జిల్లా ఉపాధ్యక్షులు, ఆవాజ్ జిల్లా కమిటీ సభ్యులు ఎస్ కే పచాషా, ఎస్ కే రియాజ్, ఎస్ కే నజీర్, ఎస్.కె మున్నాలు పాల్గొన్నారు.

కొడవలూరులో..

ప్రజాశక్తి-కొడవలూరు : ఇమామ్, మౌజనుల గౌరవ వేతనాలను ఇస్తూ ఆపిన పెండింగ్ వెంటనే ఇవ్వాలని ఆవాజ్ కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. వారు శనివారం స్థానిక తహశీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఇకనైనా ముస్లింలకు గౌరవ వేతనాలు చెల్లించాలని ఆవాజ్ కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎస్‌డి మహబూబ్ బాషా, అక్బర్‌లు పాల్గొన్నారు.

ఆత్మకూరులో..

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మసీదులలో పనిచేసే ఇమామ్, మౌజన్‌లకు 9నెలల నుండి జీతాలు ఇవ్వలేదని వారికి వెంటనే ఆగిపోయిన జీతాలు ఇవ్వాలంటూ ఆత్మకూరు పట్టణ మసీదులలో పనిచేసే ఇమామ్, మౌజన్‌లతో కలిసి ఆవాజ్ కమిటీ జిల్లా నేత యస్దాని, పట్టణ ఆవాజ్ కమిటీ సభ్యులు శనివారం ఆత్మకూరు ఆర్‌డిఒ బి.పావనికి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో ఆవాజ్ కమిటీ జిల్లా నాయకులు యస్దాని సల్మాన్, ఖాజా రహమతుల్లా, ఆషికిన్, ఫారుక్, ఆదిల్, నసీర్, హర్షద్, ఆత్మకూరు ప్రాంత మసీదుల ఇమామ్, మౌజన్లు తదితరులు పాల్గొన్నారు.

కోవూరులో..

ప్రజాశక్తి-కోవూరు : ఇమామ్, మౌజన్‌లకు 9నెలల నుంచి ఇవ్వాల్సిన గౌరవ వేతనం వెంటనే మంజూరు చేయాలని ఆవాజ్ జిల్లా నాయకులు ఎస్‌కె చాన్‌బాషా ప్రభుత్వాన్ని కోరారు. శనివారం తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఆవాజ్ నాయకులు ఎస్‌కె బాబు, అఫ్రోజ్, ఎస్దానీ, బాబు, పాతిమా, బుజ్జయ్య, సుబ్బారావు, హరి, శ్రీనివాసులు, పెద్దబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

అల్లు కనకరత్నంకు నివాళులు

ప్రజాశక్తి-కోవూరు

అల్లు రామలింగయ్య సతీమణి కనకరత్నం మృతిచెందారు. ఆమె మృతికి కోవూరులోని సీతాపోలయ్య భవనంలో సంస్మరణ సభ జరిగింది. సభను ఉద్దేశించి ప్రజానాట్యమండలి సీనియర్ నాయకులు పణికి విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రజానాట్యా మండలి తొలితరం నాయకుల్లో ఒకరైన అల్లు రామలింగయ్య సినీ రంగంలో కళాకారులను ఐక్యం చేసి ప్రజలకు తోడ్పాటు ఇచ్చారు. సినిమా కళాకారుల ఐక్యపరచుటలో డాక్టర్ పుచ్చలపల్లి రామచంద్రారెడ్డి, గరికపాటి రాజారావు, జమున, నాగభూషణం అనేకమంది సినీ కళాకారులు ప్రజానాట్యమండలి నిర్మాణానికి సహకరించారన్నారు. అల్లు రామలింగయ్య సతీ మణి కనకరత్నం మృతి బాధాకరమన్నారు. వారి కుటుంబ సభ్యులు కళారంగానికి తోడ్పాటును ఇవ్వడం మరువలేనిదన్నారు. అల్లు అరవింద్ కుటుంబానికి ప్రజానాట్యం మండలి సానుభూతి తెలియజేస్తూ కనక రత్నంకు జోహార్లు అర్పించారు. ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి గండవరపు శేషయ్య, నాయకులు పిట్ల సూర్య నారాయణ, జాలాది కన్నయ్య, సురేష్, భాస్కర్, బుజ్జయ్య, అఫ్రోజ్, బాబు, ఫాతిమా, సుబ్బారావు, పెద్దబ్బయ్య, ఎస్దాని, చాంద్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

250మందికి అన్నదానం

ప్రజాశక్తి-అల్లూరు : స్థానిక కోనేటి సెంటర్‌లో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం వద్ద ముస్లిం సోదరులు షేక్ బాబు, షేక్ మన్సూర్, షేక్ జంషీర్ ఆధ్వర్యంలో 250మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కులమతాలకు అతీతంగా ప్రతి సంవత్సరం స్థానిక కోనేటి సెంటర్లో వినాయక చవితి వేడుకలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే శనివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

ఎంఎల్‌ఎ తీరుపై ఆందోళన చేపడుతున్న అప్పసముద్ర గ్రామస్తులు

ఎంఎల్‌ఎ తీరుపై గ్రామస్తుల ఆందోళన

ప్రజాశక్తి-ఉదయగిరి

మండల పరిధిలోని అప్పసముద్రం గ్రామంలో గత రాత్రి వినాయక నిమగ్నంలో 9మంది చిన్నారులకు జరిగిన ప్రమాదంలో విచారణలో ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్ సోదరుడు వెంకట్ చేస్తున్న ఒత్తిడి తీరుపై అధిక సంఖ్యలో మహిళలు గ్రామస్తులు పాల్గొని గ్రామంలో ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శనివారం గ్రామస్తులు మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం వచ్చినప్పటి నుండి గ్రామంలో మద్దినేని కుటుంబ సభ్యులు ఆగడాలు ఎక్కువయ్యాయని ఎంఎల్‌ఎ బంధువు అని చెప్పుకుంటూ చిన్నా పెద్దా తేడా లేకుండా గ్రామంలో వ్యవహరిస్తూ అందులో భాగంగా గణేష్ నిమజ్జనం ఊరేగింపులో యువకులకు మద్యం తాగించి వారి బలం నిరూపించుకునేందుకు బాణసంచాలు పేల్చి 9మంది చిన్నారుల ప్రాణాలతో చెలగాట మాడారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత జరిగినా పోలీసులు విచారణ చేపడుతుంటే ఎంఎల్‌ఎ దగ్గర బంధువు పోలీసులకు ఫోన్ చేసి విసిగిస్తూ ఒత్తిడి తేవడం బాధాకరమన్నారు. ఊరంతా బాధపడుతుంటే జరిగిన ఘటనపై ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్ సందర్శించకపోవడం మరింత బాధాకరమని వెంటనే గ్రామాన్ని సందర్శించి జరిగిన విషయాన్ని తెలుసుకొని గాయపడిన కుటుంబాలకు ఆదుకొని గ్రామాన్ని మంచి మార్గంలో చూపాలని కోరారు. ఎంఎల్‌ఎ తన వాళ్ళని ఫీలింగ్‌లో అప్పసముద్రం గ్రామంలో ఏం జరిగినా రావడం లేదని ఓ మహిళ ఆవేదన వ్యక్తం చేశారు. తమ గ్రామంలో వాళ్ళిద్దరూ ఓట్లు వేస్తే ఎంఎల్‌ఎ కాలేదని అందరూ వేస్తేనే ఎంఎల్‌ఎ అయ్యారని తనవాళ్లు అనే ఫీలింగ్ వదిలి తక్షణమే గాయపడిన చిన్నారులను ఆదుకోవాలని ఇంత దారుణానికి వడగట్టిన వారిని వెంటనే శిక్షించాలని కోరారు. గతంలో సారా ఉద్యమంలో గ్రామానికి చెందిన వారు పాల్గొన్నారని ఆ కక్షతో మద్దినేని విజయమ్మ ఇప్పటికీ గ్రామంపై కక్ష పెట్టుకొని ఈ దారుణానికి వడగట్టుకుందని మహిళలు ఆరోపణ చేశారు. వెంటనే ఎంఎల్‌ఎ గ్రామ సందర్శన చేసి బాధ్యులకు చికిత్సకు ఉపయోగపడే ఎక్స్‌గ్రేషియో అందించాలని గాయపడిన వారు నిరుపేదలు వారి కుటుంబ పరిస్థితులు దారుణ స్థితిలో ఉన్నాయని వారిని ఆదుకొని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించాలని కోరారు.

హతమార్చందుకే రౌడీల పురమాయింపు..

- మాజీ ఎంఎల్‌ఎపై ఎంఎల్‌ఎ కృష్ణారెడ్డి విమర్శలు

ప్రజాశక్తి-కావలి

తనను హతమార్చేందుకు రౌడీలను మాజీ ఎంఎల్‌ఎ పంపాడని కావలి ఎంఎల్‌ఎ దగుమాటి వెంకట కృష్ణారెడ్డి విమర్శించారు. శనివారం ముసునూరులో ఉన్న టిడిపి ప్రధాన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ గత ఐదు రోజులుగా జరుగుతున్న పరిణామాలు కావలిప్రజలు అందరు గ్రహిస్తున్నారన్నారు. ఎన్నో ఆర్థిక నేరాలు చేసి, మాజీ ఎంఎల్‌ఎ ప్రతాప్‌కుమార్ రెడ్డి కావలి ప్రజల సొత్తు దోచుకుంటే దానిని ఎక్కడ వెలికితిస్తానోనని భయంతో ఇలాంటి ప్రయత్నాలు చేస్తున్నాడదన్నారు. ఒక్క సంవత్సరంలోనే కావలిలో రూ.250 కోట్లు అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. ప్రజల్లో మాజీ ఎంఎల్‌ఎ ఉనికి కోల్పోతారని భయంతో రౌడీలను పిలిపించి, అన్నవరం క్వారీలో తన ఉనికి తెలుసుకొని హతమార్చాలనుకున్నది వాస్తమన్నారు. అది తెలుసుకోకుండా 16కేసుల్లో జైలుకు పోయి వచ్చిన కాకాణి గోవర్ధన్ రెడ్డి, ఇక్కడికి వచ్చి మాట్లాడి, తనను విమర్శించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఎంఎల్‌సి చంద్రశేఖర్ రెడ్డి విద్యా సంస్థల్లో జరుగుతున్న అవినీతి భాగోతాలు తమకు తెలుసు అని, అవి బయట పెట్టాల్సి వస్తుందన్నారు. తుమ్మలపెంట జలజీవన్ మిషన్ పైలాన్ పగలగొట్టి, తమపై బురద జలాలను, సోషల్ మీడియాలో పోస్టు పెట్టింది మీరు కాదా.. అని మండిపడ్డారు. 14 నెలలలో రూ.287 కోట్ల అభివృద్ధి పనులు చేశామన్నారు. ప్రతిపక్షం పాలకపక్షానికి అండగా ఉండి, సరైన సూచనలు చేయాలన్నారు. తనను నమ్మి ఓటు వేసిన ప్రజలు, తనకు ఎంఎల్‌ఎగా అవకాశం ఇచ్చిన చంద్రబాబు కోసం ఇన్ని రోజులు మౌనంగా ఉన్నానని తెలిపారు.

కాలుష్య గ్రామాల్లో కలెక్టర్ పర్యటన

ప్రజాశక్తి-ముత్తుకూరు

గ్రామాల్లో సమస్యలు తెలుసుకుంటున్న కలెక్టర్ ఆనంద్

పరిశ్రమల మూలంగా కాలుష్యంతో నిండిపోయి మూడు గ్రామాల్లో జిల్లా కలెక్టర్ ఆనంద్ శనివారం పర్యటన చేశారు. నేలటూరు, పైనంపురం గ్రామ పంచాయతీల పరిధిలోని గిరిజన కాలనీల్లో మొదట పర్యటించి స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కాలుష్యంతో ఉండలేకపోతున్నామని యుద్ధ ప్రాతిపదికన గ్రామాన్ని తరలించే విధంగా చర్యలు తీసుకుని నిర్మాణంలో ఉన్న పునరావాసం గృహాలను పూర్తి చేయించాలని గ్రామస్తులు కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. గ్రామం తరలించేంత వరకు ప్రస్తుతం మౌలిక సదుపాయాలు కల్పించాలని కలెక్టర్‌ను కోరారు. సమస్యలు అన్నింటినీ పరిష్కరిస్తామని కలెక్టర్ హామీనిచ్చారు. పునరావాసం గృహాలు త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. తదుపరి దేవరదిబ్బ గిరిజన కాలనీని సందర్శించారు. ఎపి జెన్కో ప్రాజెక్ట్ బూడిదగుంట వల్ల కాలుష్యంతో గ్రామం నిండిపోయిందని గిరిజనులు కలెక్టర్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. జీవన భృతి కల్పించాలని గిరిజనులు కలెక్టర్‌ను వేడుకున్నారు. కృష్ణపట్నం గ్రామపంచాయతీ గోపాలపురం గ్రామాన్ని కలెక్టర్ సందర్శించి అక్కడ గ్రామస్తులతో మాట్లాడారు. గ్రామాన్ని తరలించి పునరావాసం కల్పించాలని గ్రామస్తులు కలెక్టర్‌ను వేడుకోవడం జరిగింది. అనంతరం జిల్లా కలెక్టర్ మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ రెండు గ్రామాలను పరిశీలించామన్నారు. గ్రామస్తుల సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ స్వప్న, ఎంపిడిఒ నాగమణి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ నెల్లూరు ప్రిన్సిపల్ జిల్లా వారి కోర్టులో

G.O.P. No. 414/2025

IN THE MATTER OF ESTATE OF MINOR SOMU JAGAN MOHAN REDDY, S/O. SOMU SAVADA REDDY, AGED ABOUT 16 YEARS, BEING MINOR REP., BY HIS MOTHER AND GUARDIAN SOMU NAGALAKSHMI.

Somu Nagalakshmi .... Petitioner
Vs
NIL .... Respondent

జనరల్ నోటీసు

పై తెలిపిన పిటీషనర్ తన మైనర్ కుమారుడు అయిన సోము జగన్ మోహన్ రెడ్డి యొక్క దిగువ షెడ్యూల్ ఆస్థిలోని తన సమిష్టి 1/3 వ భాగమును దిగువ ఆస్థిలో మరియొక్క సమిష్టి 1/3 వ భాగం బ్యాంకు నందు లోన్ కొరకు కోర్టు వారి అనుమతి కోరుతూ పై వారి కోర్టులో పై నెంబర్ పిటీషన్‌ను దాఖలా చేసియున్నారని ఇందుమూలంగా తెలియ జేయడమైనది. సదరు పిటీషన్ జనరల్ నోటీసుకు గాను తేది 19-09-2015 న వాయిదా వేసియున్నారు. కావునా ఎవరికయిననూ సదరు విషయంపై ఏ విధమైన ఆక్షేపణలు వున్న యెడల పై వారి కోర్టులో ఉదయం గం॥ 10-30 ని॥లకు స్వయంగా కానీ లేక వకీలు ద్వారా కాని హాజరై మీ ఆక్షేపణలు తెలియజేయవలసినది లేని యెడల పై పిటీషన్ మీకు పరోక్షగా తీర్మానించబడును.

SCHEDULE OF PROPERTY

Sri Potti Sriramulu Nellore Registration District; Vinjamuru Sub-Registration; Kaligiri Mandal, Kaligiri Panchayat, Kaligiri Village, 1st Block, Main Road, in the middle area of Sivalayam to R&B, Near D.No.1/19, S.No.775/12 an extent of Ac. 17.29 cents.

Item-1:- An extent of 5 ankanams or 40 sq.yds., of site together with an ACC construction within the following boundaries:- **East :** Shaik Manjan Sha Vali Pindi mill after the passage. **South :** Shaik Nayab Rasool Godown (near D.No.1/19). **West :** House of Shaik Igbal. **North :** House of Chinthamreddy Rami Reddy.

Within the above said boundaries an extent of 5 ankanams or 40 sq.yds.,of site together with an ACC construction with all easementary rights.

Item-2:- An extent of 1 ankanam 29 sg.ft., or 101.28 sq.yds., of site together with an ACC construction within the following boundaries:-**East :** Site of Shaik Nayab Rasool (near D.No.1/19). **South:** Kavali-Udayagiri road. **West:** Property of Chinthamreddy Rami Reddy. **North :** Shaik Manjan Sha Vali Pindi mill. Within the above said boundaries an extent of 1 ankanam 29 sq.ft., or 101.28 syds, of site together with an ACC construction with all easementary rights

S. శ్రీనివాస మూర్తి, B.A., B.L.
వాది తరపు న్యాయవాది, నెల్లూరు.

మహారాజశ్రీ నెల్లూరు 3 వ అదనపు జూనియర్ సివిల్ జడ్డి వారి కోర్టులో

O.S.No. 510/2024

కోట వెంకటలక్ష్మీ .... వాది
Vs
పుట్ట దీపక్ .... ప్రతివాది

నోటీసు

ప్రతివాది: పుట్టదీపక్, తండ్రి కృష్ణారావు,
R/o. D.No. 10/510, గోపాలకృష్ణ హార్డ్‌వేర్, సంతపేట, నెల్లూరు సిటీ.

పై తెలిపిన కేసులో వాది మీ పైన పర్మెనెంటు ఇంజక్షన్ కోరుతూ కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసు నోటీసు నిమిత్తం తే **23-10-2025** దిన వాయిదా వేసియున్నారు. కావున **తే 23-10-2025** దిన సమయం గం॥ 10-30 ని॥లకు మీరు స్వయంగా కానీ, మీ వకీలు ద్వారా కానీ హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియజేయవలెను. లేని యెడల కేసు మీకు పరోక్షంగా తీర్మానించబడును.

S. శ్రీనివాస మూర్తి, B.A., B.L.
వాది తరపు న్యాయవాది, నెల్లూరు.

రైతులకు మెరుగైన సౌకర్యం కల్పించాలి

ప్రజాశక్తి-కావలి

నూతన కార్యవర్గం వ్యవసాయ మార్కెట్.అభివృద్ధికి కృషిచేయాలని, గతం కంటే మిన్నగా రైతులకు జరిగిన సేవలు చేయాలని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మద్దురు వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి కృషి చేయాలి.గతం కంటే మిన్నగా రైతులకు మెరుగైన సౌకర్యం కల్పించాలి...పదవి బాధ్యతలను పొందినవారు పార్టీకి ప్రతిష్టతెచ్చేలా చేయాలని తెలిపారు.

ఘనంగా ఎంఎసి, పి.ఎ.సి.ఎస్ చైర్మన్లు, డైరెక్టర్ల ప్రమాణస్వీకారం

నూతన కార్యవర్గం వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి కృషి చేయాలని, గతం కంటే మిన్నగా రైతులకు జరిగిన సేవలు చేయాలని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కష్ణారెడ్డి చెప్పారు.. శనివారం మధురపాడు లో ఉన్న ఏఎంసీ మార్కెట్ యార్డులో పిఏ సి యస్, ఏఎంసి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ఈ ప్రమాణ స్వీకారం మహోత్సవానికి ఎమ్మెల్యే కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏఎంసి చైర్మన్ గా పోతుగంటి అలేఖ్య 13 మంది డైరెక్టర్లతో ప్రమాణస్వీకారం చేశారు. ప్రాథమిక వ్యవసాయ సహాయక సంఘం మద్దూరుపాడు చైర్మన్ గా గుంటూరు మల్లికార్జున ఇద్దరు డైరెక్టర్లతో ప్రమాణ స్వీకారం ఎమ్మెల్యే సమక్షంలో చేశారు. ప్రమాణ స్వీకారం చేసిన చైర్మన్లు, డైరెక్టర్లను ఎమ్మెల్యే కష్ణారెడ్డి శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతాంగం కోసం గిట్టుబాటు ధర లేనప్పుడు, వారికి ధైర్యం కల్పించాలని కోరారు.1964 మార్కెటింగ్ చట్టం ప్రకారం ప్రతి నియోజకవర్గంలో ఏఎంసీని ఏర్పాటు చేశారు.రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర వచ్చేంత వరకు ఆరు నెలల పాటు ఉచితంగా గోడౌన్లను ఇస్తారు.ఆరు నెలలు దాటిన తర్వాత 20 పైసల వడ్డీతో ఇంకా కొంతకాలం కూడా గోడౌన్లలో ఉంచుకునే అవకాశం కల్పిస్తారు.పంటల రూపేణా కొంత సెస్‌ను వసూలు చేసి, ఆ మొత్తాన్ని రైతాంగం కోసం ఖర్చు చేస్తారు.గోడౌన్స్ నిర్మాణం, పశువులకు టీకాలు వేయించడం, రైతులను ప్రోత్సహించడం వంటి కార్యక్రమాలు చేపడుతామన్నారు.

కొత్త గోడౌన్లనిర్మాణానికి కావలితో పాటు, బోగోలు, అల్లూరు మండలాల్లో కూడా నివేదికలు సిద్ధం చేయాలని కోరారు.అతి త్వరలో ఇక్కడ నీటిని టెస్ట్ చేసే కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. మద్దూరుపాడు సహకార సొసైటీ ద్వారా రైతన్నకు ఉపయోగ పడే పనులు చేస్తారని, వారికి సేవలు అందిస్తారని తెలిపారు.అలేఖ్య ఆధ్వర్యంలో కావలి మార్కెటింగ్ అభివృద్ధి చెందుతుందని, ఆమె కష్టపడతారని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, అధికారులు, టీడీపీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఉట్టి మహోత్సవం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : స్థానిక బస్టాండ్ సెంటర్లో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని, నూతనంగా ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో నవరాత్రుల సందర్భంగా నాలుగో రోజైన శనివారం ఉట్టి మహోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గణేష్ కమిటీ కార్యకర్తలు, పిల్లలు పాపలు అందరూ కలిసి ఉట్టి కొట్టడం జరిగింది. అనంతరం ఉట్టి విజేతలకు బహుమతులు, అనంతరం ఆటల పోటీ నిర్వహణ, బహుమతుల కార్యక్రమం నిర్వహించారు.

బహుమతులు అందజేత

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : గణేష్ ఉత్సవాల్లో భాగంగా జర్నలిస్ట్ సురేష్ - సురేఖ దంపతుల ఆధ్వర్యంలో మండలంలోని నరసాపురం అరుంధతీయవాడలో మహిళలకు ముగ్గులు పోటీలను నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నరసాపురం ఎం.వి.ఆర్.ఆర్. ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు షేక్.ముజీర్, సిపిఎం మండల కార్యదర్శి మైపాటి కోటేశ్వరరావు, సిఐటియు గౌరవాధ్యక్షులు ఎస్.కె.చాన్ భాషా ముఖ్యఅతిథిగా విచ్చేసి గెలుపొందిన విజేతలకు బహుమతులను అందించారు. ఈ సందర్భంగా ప్రజాశక్తి ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు. ఈ ముగ్గులు పోటీలకు దాతలుగా వ్యవహరించిన సురేష్ - సురేఖ దంపతులను వారు అభినందించారు. కార్యక్రమంలో మహిళలు, యువత తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా నా క్లయింట్ **M/s. Shriram Finance Ltd., Buchireddy Palem** బ్రాంచి మేనేజర్ వారు ఇచ్చిన బొగొట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది 1.Smt. **Narapaneni Saritha,** W/o **Vidya Sagar,** Srinivasapuram, Santhapet, Nellore City. 2. Smt. **Kakumanu Chenchu Lakshmi** alias **kunchapu Chenchu Lakshmi,** W/o Late **Suresh,** Kota Street, Near Bapuji Market Complex, Ongole. గార్లకు సంబంధించిన ఈ క్రింది షెడ్యూలులో చూపిన స్థిరాస్తిని రిజిష్టరు తనఖా చేయించుకొని Smt. **Narapaneni Swarna Latha,** W/o **Rajasekhara Vara Prasad** గారికి రుణం ఇచ్చుటకు నిర్ణయించుకొన్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూలు స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు, ఛార్జీలు, క్లయిమ్‌లు, తనఖాలు, అగ్రిమెంట్, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 7 దినములలో ఈ క్రింది చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి అభ్యంతరములకు నా క్లయింట్ బాధ్యులు కారు.

Schedule - B : Property Covered Under Document No. 1133/2014

SPSR Nellore Registration District - Nellore Sub - Registration - Nellore Municipal Corporation - Nellore Bit - I - Survey No.1477/1 - Santhapet in an extent of 10 ankanams 02 sq.fts of site in Ward No.10, Old Door No.105, New Door No.244, the Eastern Portion an extent of 05 ankanams or 40 sq.yds of site and in it 216 sq.fts of A.C.C Roofed Construction therein **bounded by: East :** Common Pathway (Half share in 1/3 rd share in the Pathway belongs to Vemala Thirumala and his Brothers), **South:** Site of Vemala Sudhakar to some extent, House of V.Nagavalli to some extent, **West:** Remaining House & Site belongs to Vemala Thirumala, **North :** 03 Feet Wide Passage of Vemala Thirumala for ingress and Egress. Within the above boundaries an extent of 05 ankanams or 40 sq.yds of site and in it 216 sq.fts of A.C.C. Roofed Construction therein with all fixtures & fittings and with all easementary rights appurtenant there to.

Perepi Venugopal, B.Com., B.L.,
Advocate, Tekkemitta, Nellore-3. Cell: 83742 59528